# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 07-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా స్పందించే హక్కును భారత్ ఉపయోగించుకుందని కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.**

**2. ఆపరేషన్ సింధూర్‌పై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.**

**3. పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ సరైన సమాధానం చెప్పిందని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**

**4. దేశ వ్యాప్తంగా భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈరోజు పౌర రక్షణ మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తోంది.**

**5. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచినప్పటికి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**

==========================

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా స్పందించే హక్కును భారత్ ఉపయోగించుకుందని కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లతో కలిసి విక్రమ్ మిస్రీ ఢిల్లీలో ఈ రోజు పాత్రికేయులకు వెల్లడించారు. ఉగ్రవాద సమస్యను పరిష్కరించడం అత్యవసరమని భావించి, కచ్చితమైన నిఘా సమాచారంతో ఉగ్ర స్థావరాలను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. పాకిస్తాన్ సైన్యం మద్దతు ఉన్న ఉగ్ర శిబిరాలను భారత సైన్యం సమూలంగా ధ్వంసం చేస్తుందని మిస్రీ పేర్కొంటూ,

వాయిస్ .. 28 సెకన్లు

'ఆపరేషన్ సిందూర్' జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. "పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని తెలిపారు. సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదని, కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు జరిపామని చెప్పారు, పాకిస్థాన్ పౌరులకు హాని కలగని రీతిలో వీటిని నిర్వహించామని స్పష్టం చేసారు.

--------------------------

ఆపరేషన్ సిందూర్‌పై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. భారత సైనికులకు గౌరవ వందనం చేస్తూ స్థానికులు మద్దతు తెలుపుతున్నారు. జైహింద్, జై భారత్ మాతాకీ నినాదాలు చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టి తమకు మద్దతుగా నిలిచిన ప్రధానమంత్రి మోదీకి, భారత బలగాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ఉత్తరప్రదేశ్ లోని లక్నోకు చెందిన శుభం ద్వివేది ప్రాణాలు కోల్పోయారు. ఆపరేషన్ సిందూర్ పై ఆయన భార్య ఐశన్య ద్వివేది మాట్లాడుతూ,

వాయిస్...13 సెకన్లు

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఆపరేషన్ సింధూర్ పై ఆయన కుటుంబ సభ్యులు స్పందిస్తూ ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి ధ్వంసం చేయడం సంతృప్తిని ఇస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ప్రతిదాడులు చేయడం సంతోషంగా ఉందని మధుసూదన్ సోదరి విజయలక్ష్మి తెలిపారు.

కాగా.. ఆపరేషన్ సింధూర్ అంశంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి స్పందిస్తూ..

..వాయిస్...28 సెకన్లు

---------------------------

పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ సరైన సమాధానం చెప్పిందని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ..

..వాయిస్...33 సెకన్లు

---------------------------

పహల్గాం ఉగ్రవాద దాడికి భారత్ ప్రతికార చర్య చేపట్టడం సరైన చర్యని విశ్వహిందూ పరిషత్ వి.హెచ్.పి. జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్ తెలియచేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఆయన ఈ ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల అలోక్ కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ ..

వాయిస్.. 29 సెకన్లు

---------------------------

దేశ వ్యాప్తంగా భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ రోజు పౌర రక్షణ మాక్ డ్రిల్ ను నిర్వహిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ డ్రిల్ నిర్వహిస్తోంది మొత్తం 244 జిల్లాలలో రక్షణపై 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట డ్రిల్ జరుగుతోంది. ఇందులో భాగంగా 2 వ కేటగిరి కింద తెలుగు రాష్ట్రాలలోని హైదరాబాద్, విశాఖపట్నంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. విశాఖపట్నంలోని పాత పోస్టాఫీస్, ఆంధ్ర వైద్య కళాశాల, దొండపర్తిలోని రైల్వే డివిజనల్ మేనేజర్ కార్యా లయం, విశాఖపట్నం పోర్టు పరిసరాలలో డ్రిల్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదకరమైన పరిస్థితులు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏం చేయాలి. ఎక్కడ దాక్కోవాలి.? మిగిలిన వారికి ఎలాంటి సాయం చేయాలి..?, రాత్రి వేళ సైరన్లు మోగితే ఏంచేయాలి..? వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

---------------------------

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచినప్పటికి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, తేమ శాతం పెరిగితే ధాన్యం కొనుగోలు చేయరనే అపోహలను రైతులు నమ్మవద్దని సూచించారు. ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం 17కు మించినా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసి వారి ఖాతాలోనగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటోందని తెలియచేశారు. రైస్ మిల్లర్లు రైతుల నుండి ఏ రకమైన ధాన్యాన్ని అయినా సేకరించి తీరాలని మంత్రి ఆదేశించారు.

---------------------------

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యంవీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి ఈరోజు. మన్యం ప్రజల సంక్షేమం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన పోరాట యోధుడు, సీతారామరాజు. 1897 జూలై 4వ తేదీన నాటి విశాఖజిల్లాలోని పాండ్రంగి గ్రామంలో జన్మించారు.

1924 మే 7వ తేదీన బ్రిటీష్ అధికారులు ఎక్కుపెట్టిన తుపాకీకి ఎదురొడ్డి, వందేమాతరాన్ని నినదిస్తూ, అతిచిన్న వయస్సులోనే దేశంకోసం ప్రాణాలను అర్పించిన ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విజయనగరం, ప్రకాశం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో జరిగిన కార్యక్రమాల్లో కలెక్టర్లు, అధికారులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

---------------------------

రహదారులపై ప్రమాదాల నియంత్రణకు అధికారులు కార్యాచర ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఏలూరులో జిల్లా రహదారి భద్రత కమిటీ అధికారులతో ఆయన నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏలూరును రహదారి ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

---------------------------

విశ్వకవి, భారత జాతీయ గీతం... "జనగణమన" సృష్టి కర్త, నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి ఈరోజు. 1861 మే 7వ తేదీన కలకత్తాలో జన్మించిన ఆయన బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు రాశారు. రవీంద్రనాథ్ రచనల్లో "గీతాంజలి" కావ్యం చాలా గొప్పది. ఈ కావ్యానికే ఆయనకు నోబెల్ పురస్కారం లభించింది. జనగణమన గీతాన్ని భారత రాజ్యాంగ సభ 1950 జనవరి 24వ తేదీన జాతీయ గీతంగా ఆమోదించింది. ఆయన 1941 ఆగస్టు 7వ తేదీన ఆయన తుదిశ్వాస విడిచారు.

=====================